1964
ఛాయా చిత్ర
వారి
మంచి
మనిషి
డైరెక్టర్
కె. ప్రత్యగాత్మ
ప్రొడ్యూసర్
కె. సుబ్బరాజు
వాణీ రిలీజ్.
STUDIO Kethna

తారాగణం

N. T. రామారావు	పద్మనాభం
జగ్గయ్య	గీతాంజలి
జమున	భానుమతి (జూ)
గుమ్మడి	లక్ష్మీకాంతమ్మ
మిక్కిలినేని	రాజుబాబు
హేమలత	త్యాగరాజు (కొత్తనటుడు)

బొడ్డపాటి, సీతారాం, జగ్గారావు, అప్పారావు, శ్రీరామమూర్తి, సూర్యచంద్రరావు, శ్యామారావు, జేబీ పద్మిని, బాబు, యోగానంద్

గెస్ట్సు:

రమణారెడ్డి, బాలయ్య, సంధ్య, అజిత్‌సింగ్.

★

నిర్మాణ శాఖ

కథ, మాటలు: పినిశెట్టి

పాటలు: కొసరాజు, నారాయణరెడ్డి, శ్రీశ్రీ, దాశరథి

సంగీతం: యస్. రాజేశ్వరరావు, టి. చలపతిరావు

ఛాయాగ్రహణం: యమ్. కె. రాజు

ఆపరేటివ్ కెమెరా: రామచంద్రయ్య

నృత్యం: పసుమర్తి, రెడ్డి, జోసెఫ్

శబ్దగ్రహణం: పార్థసారథి

రికార్డింగ్: శివరాం

కళ: యస్. కృష్ణరావు

కూర్పు: అంకిరెడ్డి

స్టిల్సు: సత్యం (జైహింద్ స్టుడియో)

పబ్లిసిటి: స్టుడియో కేతా

మేకప్: పీతాంబరం, నాగేశ్వరరావు, పోతరాజు, కుమార్

ప్రొడక్షన్: ఇ. అప్పారావు, సత్యం

నిర్వహణ: బి. హెచ్. శ్రీరామరాజు

నిర్మాత: కె. సుబ్బరాజు

స్క్రీన్ ప్లే - దర్శకత్వం:

కె. ప్రత్యగాత్మ

స్టుడియో: వాహిని

H. M V. - కొలంబియా రికార్డులలో పాటలు వినండి.

కథా సంగ్రహము

"Thieves are not born but made"

ప్రపంచంలో పుట్టే ప్రతి జీవీ దొంగగానో దొరగానో ముద్ర వేసికొని పుట్టడు! మనిషిగా పుడతాడు. వాడిని సమాజం దొంగ గానో దొరగానో తయారుచేస్తుంది! అంతే!!

వీరయ్య కష్టజీవి. తాపీపని చేసుకుని నిజాయితీగా బ్రతుకు తున్నాడు. భార్య గర్భిణీ: నొప్పులు వచ్చి మూర్ఛపోయింది. డాక్టరుకోసం పరుగెడుతున్నాడు వీరయ్య. మరో బజారులో ఒక వ్యక్తిని పోలీసులు వెంట తరుముతున్నారు. ఆ వ్యక్తి ఒక మలుపులో వీరయ్యను ఢీ కొట్టి వేరే మలుపుకు తిరిగాడు. పరుగెత్తు కొచ్చిన పోలీసులు వీరయ్యనే ఆ వ్యక్తిగా భావించి పట్టుకున్నారు – జేబులు వెదికారు – ఒక నగ దొరికింది – అరెస్టు చేశారు – కోర్టుకు తీసుకు వెళ్లారు. దొంగగా శిక్ష పడింది. కారణం! జేబులో నగ ఉందట! తన తండ్రి దొంగట! తాత దొంగట!

అమాయకుడైన – వీరయ్య పబ్లిక్ ప్రాసిక్యూటరు రంగనాథం గారితో – తన భార్య ప్రమాద స్థితిలో ఉందనీ, తను డాక్టరుకోసం పరుగెడుతున్నాననీ ఎంత బ్రతిమాలి చెప్పుకున్నా తన గోడు విన లేదు ... జైల్లో వేశారు!

తన భార్య నెలాగైనా చూసుకోవాలి! తన ప్రాణంలో ప్రాణం! తన భార్య స్థితిని గమనించి, ఆమెను రక్షించుకోవాలి. ... నిజాయితీగా బ్రతుకుతున్న వీరయ్య మొదటి సారిగా దొంగగా మారాడు. జైలు కటకటాలను వంచి దొంగతనంగా పారిపోయాడు. తన భార్యని చూచుకోవాలి. అదే అతని ఆత్రం. ఇంటికి వెళ్లాడు. భార్యను హాస్పిటలుకు తీసికొని వెళ్లారని తెలిసింది. హాస్పిటలుకే పరుగెత్తాడు.

అక్కడ ఉన్న డాక్టరును తన భార్య ఎక్కడని ప్రశ్నించాడు. ఒక నర్సు తనకు బిడ్డను చూపించింది. తన భార్య ఎక్కడ ? మంచం ఖాళీగా ఉంది! తన భార్య మగ శిశువును కని చనిపోయింది. అయ్యో! ఇందుకా! ఇది తెలుసుకోడానికా తను ఇన్ని ప్రయాసలు పడి జైలునుంచి తప్పించుకుని వచ్చింది!

ఇంతలో పబ్లిక్ ప్రాసిక్యూటరు రంగనాథంగారు కూడ తన భార్య ప్రసవించిందని తెలిసి చూడటానికి హాస్పిటలుకు వచ్చాడు. వీరయ్య చాటునుండి ఇది గమనించాడు. తనకూ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంగనాథంగారికి ఒకేసారి మగపిల్లలు కలగడం ... ... తనకు క్రొత్త ఆలోచనలు ప్రారంభం అయినాయి ... ... తన కొడుకు బికారిగా, దొంగగా బ్రతక గూడదు. ఆలోచించాడు - నిర్ణయం తీసికున్నాడు. రంగనాథంగారికి చూపించటానికి ఊయలలో నుండి బిడ్డను చేతిలోకి తీసికుంది నర్సు. చుట్టూ కలయచూశాడు వీరయ్య. పండ్లు కోసే కత్తి ఒకటి కనుపించింది. తన చేతిలోకి తీసికున్నాడు. అంతే! నర్సును నోరెత్తవద్దని సంజ్ఞ చేశాడు. తన బిడ్డను ఆమె చేతిలో పెట్టి "వీడే రంగనాథంగారి బిడ్డ! తీసుకుపో!" రంగనాథం బిడ్డను తను తీసికున్నాడు. ప్రాణభయంతో నర్సు అలాగే తీసికొని వెళ్లి రంగనాథంగారికి ఇచ్చింది. వీరయ్య ఆ బిడ్డను తీసికొని ఇంటికి పరుగెత్తాడు. పొరుగింటి సూరమ్మకు పెంచమని తన బిడ్డను ఒప్పగించాడు. అంతకుముందే పొంచి ఉన్న పోలీసులు వీరయ్యను తిరిగి జైలుకు తీసికొనిపోయారు.

అయిదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకున్నాడు వీరయ్య. సూరమ్మ "ఇదుగో నీ బిడ్డ" అని కుర్రవాణ్ణి చూపించింది. వీరయ్య ఊహలు రంగనాథంగారి యింటి వైపుకు మరలినయ్. తన బిడ్డ ఎలా ఉన్నాడో! వెంటనే బయలుదేరాడు. ప్రాసిక్యూటరు రంగనాథం జడ్జీ రంగనాథం అయ్యాడు. జడ్జీగారి యింటిలోనుండి రోడ్డు మీదకు ఒక బంతి రావటం, వెనకాలే ఐదేళ్ల పసివాడు పరుగెత్తుకు రావటం, రోడ్డుమీద వచ్చే కారుక్రింద ఆ కుర్రవాడు

పడకుండా వీరయ్య అతనిని కాపాడటం! ... అంతా తృటిలో జరిగిపోయింది! 'అయ్యో! నా బిడ్డ, నా బిడ్డ' అనే జడ్జిగారి భార్య శాంతమ్మ కేకలు తరువాతగాని వినబడలేదు.

పసివాణ్ణి వీరయ్య చూశాడు. తన బిడ్డే! ఎంచక్కా దొర బిడ్డలా ఉన్నాడు!! తనిక్కడే బిడ్డను చూచుకుంటూ ఉంటే ఎంత బాగుండును! ... జడ్జిగారి భార్య దయవల్ల అక్కడే తోటమాలి ఉద్యోగం దొరికింది ... విధి! చాల చిత్రమైనది! జడ్జీగారి అబ్బాయి జడ్జిగారి యింట్లోనే తోటమాలి కొడుకు! తాపీ మేస్త్రి వీరయ్యగారి అబ్బాయి జడ్జీగారి ముద్దుల బిడ్డడు.

కాలం దొర్లి పోతోంది. ఆరోజు జడ్జీగారి 'అబ్బాయి' పుట్టిన రోజు ... తన పుట్టిన రోజంత ఆనందంగా ఉంది వీరయ్యకు. పెద్ద లంతా వచ్చి ఆశీర్వదించారు జడ్జీగా రబ్బాయి జడ్జీ కావాలని ... వీరయ్య ఆ కుర్రవాణ్ణి చాటుగా తన షెడ్డు లోనికి తీసికొనివెళ్లాడు. తన భార్య ఫొటో ముందు నిలబడి 'ఇదుగోనే నీ కొడుకు! ఎలా దొర బాబులా ఉన్నాడో చూడు! ఇదుగోరా బాబూ మీ అమ్మ!' అని కుర్రవాడికి చెప్పగానే వాడు భయపడిపోయాడు. 'ఇది మా అమ్మ కాదు! మా అమ్మ అక్కడ ఉంది! అమ్మా! అమ్మా!' వీరయ్య కుర్రవాడి నోరు మూసి 'అలా అనకూడదు బాబూ' అంటు న్నాడు. ఇంతలో కుర్రవాడు కనబడక అందరూ హడావిడి పడి ఇక్కడకు వచ్చారు. కుర్రవాడు 'అమ్మా! అమ్మా!' అనడం వీరయ్య నోరు మూయడం చూచారు జడ్జీ రంగనాథంగారు. లాగి ఒక్కటి పెట్టారు వీరయ్య చెంపమీద. తను పబ్లిక్ ప్రాసిక్యూటరుగా ఉన్నప్పుడు జైలుకు పంపిన వీరయ్య వీడేనని గుర్తుపడతారు. ఆ కక్షతో తన కొడుకును చంపటానికి ప్రయత్నించాడని తిరిగి జైలుకు పంపుతారు.

ఇప్పుడు వీరయ్య 'బిడ్డగా' పెరుగుతున్న వేణుకు నిలువ నీడ లేకపోయింది. వాణ్ణి గేటు బయటకు తోసి గేటు మూశారు.

ఆకలవుతోంది! అటూ ఇటూ చూశాడు. ఒక రొట్టెల దుకాణం వద్ద కొంచెంసేపు నిలబడ్డాడు తన ఆకలి తీర్చుకోవటానికి ఒక్క ముక్క చాలు. అడిగినా దుకాణంవాడివ్వడు. తను తీసికుంటే దొంగతనం అవుతుంది! ఏం చేస్తాడు? ఆకలి జయించింది. రొట్టె ముక్క అందుకున్నాడు - జనం వెంట పడ్డారు! పోలీసులు తరిమారు. సమాజంలో వాడికి ఆకలి తీర్చుకోవటానికి వేరే మార్గం కనబడలేదు. ఇదొక్కటే మార్గం. అలాగే 20 సంవత్సరాలు గడిపాడు. పోలీసులు తరుముతూనే ఉన్నారు. తప్పించుకు తిరుగుతూనే ఉన్నాడు. ప్రసిద్ధి కెక్కిన 'గజదొంగ'! ఎవరు? మనలో మాట జడ్జీ రంగనాథంగా రబ్బాయి.

'తన రక్తం పంచుకు పుట్టిన వాడు దొంగ అవుతాడా! అసాధ్యం!' ఈ మాట రంగనాథంగారు కలలోకూడ ఊహించటానికి సాహసించరు. దొంగ కొడుకు తన యింట్లో సంస్కారం పుణికి పుచ్చుకున్న ఒక ఉత్తమ న్యాయవాదిగా ఉండటమా! అదికూడ అతని ఊహకు అందని విషయం. పరిస్థితుల ప్రభావాలు మానవ జీవితాలను ఎలా మారుస్తాయో తెరపై చూడండి.

★ పాటలు ★

పాట నెం. 1

రచన: కొసరాజు   పాడినవారు: మాధవపెద్ది, పిఠాపురం & బృందం

Columbia R. No. G. E. 35472

దోపిడి దోపిడి దోపిడి
మనిషీ, మనిషీ దోపిడి
అంతా దొంగల దోపిడి

చిన్న చేపలను పెద్ద చేపలూ
చెప్పకుండ భోంచేయురా
చిన్నవాణ్ణి పైనున్నవాడు
చేజిక్కితే స్వాహా చేయురా
పదరా బ్రదర్, పహరా హుషార్
మన చేతుల తీటలు తీరునురా

ఎందరి నెత్తికో వేస్తారయ్యా
అందని కుచ్చుల టోపీ
వీరికి పాఠం చెప్పాలంటే
మనమూ కొడదాం కాపీ
పదరా బ్రదర్, పహరా హుషార్
మన చేతుల తీటలు తీరునురా

పేదల నెత్తురు పిండీ, పిండీ
జేబులు నింపిరి బాబులు
ఆ జేబులు బొత్తిగ ఖాళీ అయితే
యింకే మున్నవి డాబులు
పదరా బ్రదర్, పహరా హుషార్
మన చేతుల తీటలు తీరునురా.

పాట నెం. 2

రచన : కొనరాజు　　　　　　　　　　　　　　పాడినవారు : ఘంటసాల

His Masters Voice No. N. 69824

ఏమండీ — ఏమండోయ్ ...
ఏమండీ — ఇటు చూడండీ ...
ఒక్కసారి ఇటు చూశారంటే
మీ సొమ్మేదీ పోదండీ　　... ॥ఏమండోయ్॥

సిగలోన దాగిన మల్లె మొగ్గకు
బిగు వెందుకొ చెప్పాలండీ
వరసైన వన్నెల రామచిల్కకు
పొగరు కాస్త తగ్గాలండీ
మన స్నేహము
మోమాటము
పొడి మాటలతోనే పోదండీ　　॥ఏమండీ॥

మనసంత మాపై వుంది లెండి
తెలుసులెండి మీ తాపం
మొగమంత కన్నులు చేయకండి
దాచుకోండి మీ కోపం
వగ లెందుకు
సెగ లెందుకు
యీసారికి ఏదో పోనీండి　　॥ఏమండీ॥

మిము నమ్ముకున్న నేస్తగాడు
మీ వెంటనే ఉన్నాడండి
ఏనాటికీ, ముమ్మాటికీ
తన మనసే మీ దన్నాడండీ
కవ్వించక – కథ పెంచక
ఔనంటే అంతే చాలండీ　　॥ఏమండీ॥

పాట నెం. 3

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : ఘంటసాల & సుశీల

His Masters Voice No. N. 69824

అంతగా నను చూడకు – యిస్ మాటాడకు
వింతగా గురి చూడకు – వేటాడకు, హాయ్॥

చలి, చలి, గాలులు వీచెను
సన్నని మంటలు లేచెను
తలపులే కవ్వించెను
వలపుల వీణలు చలించెను

జిలిబిలి ఊహలు రేగెను
నా చేతులు నీకై సాగెను
పెదవులే కవ్వించెను
పదునౌ చూపులు బాధించెను.

వాలుగ నిన్నే చూడని
కలకాలము నీలో దాగనీ
నవ్వులే పండించనీ
పూవుల సంకెల బిగించనీ॥

పాట నెం. 4

రచన : శ్రీ శ్రీ పాడినవారు : ఘంటసాల, సుశీల

Columbia R. No. G. E. 35471

రా ననుకున్నా వేమో – ఇక
రా ననుకున్నా వేమో
ఆడిన మాటకు నిలిచే వాడను
కా ననుకున్నా వేమో – ఏమో॥

ఏ మనుకున్నారేమో - తమ
రే మనుకున్నా రేమో
మీ చేతులలో కీలు బొమ్మలం
మే మనుకున్నా రేమో - ఏమో॥

చక్కని కన్నెవు ముక్కున కోపం
నీ కేలా నీ కేలా

చల్ల గాలిలో ఆట లాడగ
రా వేలా రా వేలా

పిలిచిన వెంటనె పరుగున చెంతనె
చేరాలా చేరాలా

వలచి వచ్చి నే చులక నైతిగ
ఈ వేళా ఈ వేళా

దొరగా రేదో తొందర వనిలో
మునిగారా మునిగారా

అందుచేతనే అయిన వారినే
మరిచారా మరిచారా

నిజమే తెలియక నిందలు వేయకు
నా మీద నా మీద

మాట విసురులు మూతి విరుపులు
మరియాద మరియాదా॥

పాట నెం. 5

రచన : కొసరాజు — పాడినవారు : మాధవపెద్ది & జానికి

Columbia R. No. G. E. 35471

ఓ పొన్నకాయ వంటి పోలీ వెంకటసామి
నిన్ను నేను మరువ జాలరా

బుట్ట టోపి నెత్తిన బెట్టి, బుల్లి లాఠి చంకన బెట్టి
ఝుం మంటూ నువ్వంటె సరదాగా వస్తుంటే
వేషం చూసీ వింతగ తోచి, డీ. యస్. పి. అనుకొంటినిరా
నా జానియ రెంకటసామి, మైడియ రెంకటసామి
మైన రెంకటసామి నిన్ను నేనూ మరువ జాలరా

ఓ ఉల్లి పువ్వ లాంటి బుల్లి నరసమ్మా
నిన్ను ఎటుల మరచి వుందునే

తెల్లాతెల్లని గౌనులో నిన్ను జూస్తేనూ
ఆ వంపు ఆ సొంపు, ఆ నునువు, ఆ మెరుపు
మై మరపించీ, మన సూరించీ, మైకంలో పడదోసెనే
నా నవ్వుల రాణి, నైలాను ఓణీ. నాజూకు జిగినీ
నిన్ను ఎటులా మరచి వుందునే

రేయీ పగ లనకుండా, డ్యూటీకే పోకుండా
నీ కోసం చూస్తుంటే, నువ్వు లేక వస్తుంటే
గుబులు గుబులుగా, గుండె దిగులుగా
కంటికి నిద్దుర రాదురా, నా రాజా ఎంకటసామి
తాజా ఎంకటసామి, దర్జా ఎంకటసామి
నిన్ను నేనూ మరువ జాలరా

పగలంతా డ్యూటీ నీకు, రేయంతా బీటు నాకు
నీ దారి, నా దారి, కావేరి, గోదారి
ముద్దు ముచ్చటా
ముద్దూ ముచ్చట తీరాలంటే లగ్నం
కుదిరే దెన్నటికో

ఓ వయ్యారి భామా

నా వరహాల మావా

నా కలకత్తా జామా నిన్ను ఎటులా మరచి ఉందునే.

పాట నెం 6

రచన: దాశరధి   పాడినవారు: పి. బి. శ్రీనివాస్

Columbia R. No. G. E. 35472

సాకీ॥ ఓ ... గులాబీ

వలపు తోటలో విరిసినదానా
లేత నవ్వుల వెన్నెల సోనా

ఓహో గులాబి బాలా
అందాల ప్రేమ మాలా
సొగసైన కనుల దానా
సొంపైన మనసు దానా
నీ వా రెవరో తెలుసుకో
తెలుసుకో ... తెలుసుకో

॥ ఓహో గులాబి బాలా ॥
॥ అందాల ప్రేమ మాలా ॥

కొంటె తుమ్మెదల వలచేవు
జుంటి తేనె లందించేవు
మోసం చేసీ మోసం దువ్వే
మోసకారులకు లొంగేవూ, లొంగేవూ

॥ ఓహో గులాబి బాలా ॥
॥ అందాల ప్రేమ మాలా ॥

రూపం చూసీ వస్తారు
చూపుల గాలం వేస్తారు
రేకులు చిదిమీ, సొగసులు నులిమీ
చివరకు ద్రోహం చేస్తారూ, చివరకు ద్రోహం చేస్తారు

॥ ఓహో ॥

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-2. (ఫోన్ 1062)